# 2.వ్యాపారగణితం

## 2.5 శాతము

- శాతము అంటే నూటికి అని అర్థం .దీనిని శాతం % అనే గుర్తుతో సూచిస్తారు .
- బిన్నాము ను శాతం గా మార్చుటకు 100 తో గుణించి శాతం గుర్తు % వేయాలి .

  ఉదా :- $\frac{23}{5}$ ×100% =460%
- శాతమును బిన్నముగా మార్చుటకు % గుర్తును తొలగించి $\frac{1}{100}$ తో గుణించి సుక్షిమీకరించాలి.

  ఉదా:- 24% = 24 ×$\frac{1}{100}$= $\frac{6}{25}$
- దశంశ సంఖ్యను శాతంగా మార్చుటకు ,దశాంశ బిందువును కుడివైపుకు 2 స్థానాలు మార్చి % గుర్తు వేయాలి . ఉదా :- 0.9 =$\frac{9}{10}$=$\frac{9}{10}$ ×100 = 90%
- శాతమును దశాంశ సంఖ్యలోకి మార్చుటకు % గుర్తు ను తీసి $\frac{1}{100}$ తో గుణించి ఎడమవైపు కు రెండు స్థానాల తరువాత దశాంశ బిందువు ఉంచాలి . ఉదా :- 8% = 8 ×$\frac{1}{100}$ = $\frac{8}{100}$=0.08

ఉదా:- ఒక షాపు యజమాని 650 మామిడి పండ్లను కొని 598 పండ్లను మాత్రమే అమ్మగలిగాడు .మిగిలిన పండ్లు పాడై పోయినవి .పాడైన పండ్లు శాతం ఎంత ?

సాధన :- కొన్న మామిడిపళ్లు = 650

అమ్మిన పండ్లు = 598

పాడైన పళ్ళు = 650-598 = 52

పాడైన పండ్ల భాగం = $\frac{52}{650}$

పాడైన పండ్ల శాతం = $\frac{52}{650}$ ×100=8%

= 8%